తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ మంగళవారం 13-02-2024 పేజీల్-12

## కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి12: కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. జల హక్కుల కోసం రేపు కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్గొండ సభ ఏర్పాట్లను జగదీశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంతో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం చేసుకుంది. అందుకే రేవంత్ అప్పనంగా కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పారు. కాంగ్రెస్ అంటేనే మోసం.. నిండు సభలో అబద్దాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటే. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే

మిగతా 2లో..



## పోలీస్ నియామకాల్లో జీవో46 రద్దుపై హైపవర్ కమిటీతో

# సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి12:
పోలీస్ నియామకాల్లో జీవో నంబర్ 46 రద్దుపై సాధ్యాసాధ్యాలపై సీఎం రేవంత్‌రెడ్డి హైపవర్ కమిటీతో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ కాగా.. మంత్రి శ్రీధర్ బాబు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ రంజిత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్ శ్రీనివాసరావు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. త్వరలో పలు పోస్టులకు సంబంధించి నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఈ విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై అడ్వకేట్ జనరల్ సలహా, సూచనలు సూచనలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అయితే, రెవెన్యూ జిల్లాల జనాభాను ప్రాతిపదికగా చేసుకొని టీఎస్ఎస్పీ పోస్టులు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనలున్నాయి. కటాఫ్ మార్కుల్లో వ్యత్యాసంతో రాజధాని ప్రాంతానికే ఎక్కువ ఉద్యోగాలు దక్కుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీఎస్ ఎస్పీ పోస్టులు రాష్ట్రస్థాయివని.. కటాఫ్ మార్కులను సైతం మిగతా 2లో..



## హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్‌కాదు

### మేం పదవులకోసం పాకులాడే వాళ్లంకాదు
### హరీశ్‌ను మా పార్టీలోకి రమ్మంటున్నాం
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి12: 'మాజీ మంత్రి హరీశ్‌రావు.. రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. భారాసలో ఉన్నా హరీశ్‌కు ప్రయోజనం లేదని.. కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకుంటామని చెప్పారు. ఇందుకు 25 మంది భారాస ఎమ్మెల్యేలతో పార్టీలోకి రావాలని షరతు పెట్టారు. అప్పుడు ఆయనకు

మిగతా 2లో..





## జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విషాదం

### విద్యుదాఘాతంతో కానిస్టేబుల్ మృతి

జయశంకర్ భూపాలపల్లి ,ఫిబ్రవరి12: జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విషాదం చోటుచేసుకుంది. విద్యుదాఘాతంతో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కలకలం రేపింది. కాగా..వణ్య ప్రాణాల కోసం ఏర్పాటు చేసిన కరెంట్ వైర్లు తగిలి విధి నిర్వహణలో ఉండగానే కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన కాటారం మండల పరిధిలోని నస్తూర్‌పల్లిలో చోటుచేసుకుంది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏం జరిగిందో తెలుసుకోవాలని పై అధికారులకు విచారణ ఆదేశించారు. కరెంట్ తీగలు ఎవరు

మిగతా 2లో..

## కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

### అసలు ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారు
### హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

హైదరాబాద్,ఫిబ్రవరి12:
తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నువ్వా నేనా అన్నట్లు సాగింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ప్రాజెక్టులు అప్పగింతపై సోమవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ముందుగా తెలంగాణ నీటి పారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టుల గురించి, కేఆర్ఎంబీకి వాటి అప్పగింతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంత్రి పీపీటీ అయ్యాక స్పీకర్ హరీష్ రావుకు సమయం ఇచ్చారు. హరీష్ రావు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ పూర్తి అవాస్తవాలతో పీపీటీ ఇచ్చారన్నారు. వాస్తవాలు చెప్పాలని అన్నారు.నిజాలు చెప్పేందకు మిగతా 2లో..

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు విచారణ వాయిదా..!

హైదరాబాద్,ఫిబ్రవరి12: గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సిఫారసు చేస్తూ గవర్నర్‌కు నామినేట్ చేసింది. అయితే, ఆ ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించిన విషయం విధితమే. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయగా.. గవర్నర్ ఆమోదించారు. అయితే,

మిగతా 2లో..






ప్రజాజ్యోతి

మంగళవారం 13-02-2024

## కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

మొదటిపేజీ తరువాయి..

తామే తరిమేశాం అని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు.? అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు ఉన్నాయి..? అని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. కేసీఆర్ బయలుదేరారు అనగానే కాంగ్రెస్ వాళ్లకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు.ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు, అన్నదాతలు సభకు భారీగా హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు జగదీష్ రెడ్డి. సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్నారు. అన్నదాతలు పార్టీలకు అతీతంగా తరలి వస్తున్నారు%`ా%ఇది రైతు గర్జన సభ అని అన్నారు. రైతులు పిడికిలి బిగిస్తే ఎంత పెద్ద పార్టీ అయినా భస్మం అవుతుందన్నారు. తమ కళ్ల ముందే నీళ్లు పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేసీఆర్ సభకు వస్తున్నట్లు తెలిపారు జగదీష్ రెడ్డి.

## హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్‌కాదు

మొదటిపేజీ తరువాయి..

దేవాదాయశాఖ ఇస్తామన్నారు. భారాస హయాంలో చేసిన పాపాలను కడుక్కోవడానికి ఈ మంత్రి పదవి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. "హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్ కాదు. మేం పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు.. ప్రజల కోసం ఉండేవాళ్లం. ఉద్యమ సమయంలో పదవులను వదులుకున్న చరిత్ర మాది. భారాస చీప్ పాలిటిక్స్ మానుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో చీలిక తీసుకురావాలని చూస్తున్నారు. గతంలో మాకు ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేశారు. ఇప్పుడు తెలంగాణను కాపాడుకునే బాధ్యత మాపై పడింది. భారాస నల్గొండ సభకు జనం వచ్చే అవకాశం లేదు.. అట్టర్ ఫ్లాప్ అవుతుంది. కేటీఆర్‌కు దమ్ముంటే పార్టీని నడపాలి. హరీశ్‌ను మా పార్టీలోకి రమ్మంటున్నాం.. ఆయన కష్టపడతారు.. అక్కడ భవిష్యత్ లేదు" అని చెప్పారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విషాదం

మొదటిపేజీ తరువాయి..

అమర్చారో తెలుసుకునే పనిలో దర్యాప్తు చేస్తున్నారు.నస్తూర్‌పల్లి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందింది. కానిస్టేబుల్ ప్రవీణ్ మరికొందరు సిబ్బందితో కలిసి అడవిలో కూబింగ్ కు వెళ్లాడు. ఈ క్రమంలో వన్యప్రాణులను వేటాడేందుకు ఏర్పాటు చేసిన కరెంట్ వైర్లు తగిలి ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి కరెంట్ షాక్ ట్రాప్ వేసిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. కానిస్టేబుల్ మృతి విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు పోవడం విచారకరమని తెలిపారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కరెంట్ వైర్లు వేసిన దుండగులను పట్టుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్,ఫిబ్రవరి12: తెలంగాణ రాష్ట్రంలో ఓమోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం పడిందని చెప్పారు. అదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో వర్షం పడిందని తెలిపారు. అందుకే ఉష్ణోగ్రతలు తగ్గుమొఖం పట్టాయని చెప్పారు. ఫిబ్రవరి 16 నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని అంచనా వేశారు.

మరో వైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ డేటా ప్రకారం చాలా ప్రాంతాలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో 34 డిగ్రీల సెల్సియస్‌ను అధిగమించిన ఎండ ప్రభావితం చూపలేక పోయింది.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు విచారణ వాయిదా..!

మొదటిపేజీ తరువాయి..

దాసో శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణ ఇద్దరు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేశారంటూ గత ప్రభుత్వం ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించారు. అప్పటి ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వాదించారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ మరోసారి హైకోర్టు తలుపుతట్టారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా హైకోర్టులో సోమవారం వాదనలు కొనసాగాయి. కోదండరాం, అమీర్ అలీఖాన్ వాదనలు వినిపించగా.. హైకోర్టు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

## పోలీస్ నియామకాల్లో జీవో46 రద్దుపై హైపవర్ కమిటీతో

# సీఎం రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రస్థాయిలోనే పరిగణించాలని డిమాండ్లు ఉన్నాయి. టీఎస్ఎస్పీ నియామకాల్లో జీవో నంబర్ 46ని మినహాయించాలని కోరుతున్నారు. కొత్త జిల్లాల మేరకు ఉద్యోగుల భర్తీ జరగాలనే రాష్ట్రపతి ఉత్తర్వుల నేపథ్యంలో సీడీసీ అంశం తెరమీదికి వచ్చింది. టీఎస్ ఎస్పీ బెటాలియన్లు అన్ని జిల్లాలో లేకపోవడంతో పొరుగున ఉన్న మూడు, నాలుగు జిల్లాలను కలుపుతూ సీడీసీ కేడర్‌ను నిర్ణయించారు.ఈ ప్రాతిపదికన పోస్టులను కేటాయించేందుకు అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 46ని జారీ చేసింది. అయితే, రెవెన్యూ జిల్లాల వారీగా జనాభాను పరిగణలోకి తీసుకొని పోస్టులను భర్తీ చేస్తుండడంపై పలువురు అభ్యంతరం చెబుతున్నారు. జనాభా ప్రాతిపదికన పోస్టులను కేటాయిస్తే గ్రామీణ జిల్లాలకు తక్కువ పోస్టులు రానుండగా.. దాంతో అక్కడ కటాఫ్ మార్కులు ఎక్కువగా ఉండే అవకాశాలుంటాయి. ఫలితంగా ఎక్కువ మార్కులు సాధించినా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం కోల్పోతామని పలువురు అభ్యర్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ఎక్కువగా పోస్టులు ఉండడం.. తక్కువ మార్కులు వచ్చినా ఉద్యోగం వచ్చే అవకాశం ఉండడంతో తమకు అన్యాయం జరుగుతుందని గ్రామీణ ప్రాంత అభ్యర్థులు వాపోతున్నారు.

## జగన్ రాజకీయ లబ్ధికి కేసీఆర్ సహకరించారు

**నదీ జలాలపై గత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది**
**మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్న**

హైదరాబాద్,ఫిబ్రవరి12: నదీ జలాల విషయంలో గత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావుప్రశ్నించారు. నీటి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రానికి ఎందుకు మద్దతు తెలిపారని నిలదీశారు. అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.



"ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో కలిపినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు? కేంద్రం వద్ద భారాస సర్కారు ఎందుకు మోకరిల్లింది? పదేళ్లపాటు భారాస సర్కారు న్యాయమైన తెలంగాణ వాటా సాధించలేకపోయింది. ఆ పార్టీ నేతలు తాము చేసిన తప్పులను అంగీకరించకుండా బుకాయిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి జరగలేదని హరీశ్‌రావు చెప్పగలరా? ప్రాజెక్టుల్లో రూ.వేల కోట్ల అవినీతి జరిగింది. దీనిపై నేను ఆధారాలు చూపిస్తా. అప్పట్లో విద్యాసాగర్‌రావు సాగునీటి మంత్రి అయితే ఈ పరిస్థితి ఉండేది కాదు. కేసీఆర్‌కు చంద్రబాబుకు రాజకీయంగా సరిపడదు. ఆయన రెండోసారి సీఎం కాకూడదని కేసీఆర్ భావించారు. జగన్‌కు రాజకీయ లబ్ధి కలగాలనే కేసీఆర్ సహకరించారు. రాయలసీమ ఎత్తిపోతలకూ మద్దతిచ్చారు" అని జూపల్లి చెప్పారు.

## కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

మొదటిపేజీ తరువాయి..

తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. స్పీకర్ అందుకు సుముఖత చూపించకపోవడం దురదృష్టకరం అని హరీష్ రావు వాపోయారు. మంగళవారం(ఫిబ్రవరి 13) రోజు తాము నల్గొండలో సభ పెడ్తున్నామనే మంత్రి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం లేదనే ప్రకటన చేశారన్నారు. ఇది తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ విజయమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆ తర్వాత మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీష్‌కు చుక్కలు చూపించారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. అసలు ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్గొండ ప్రజలు చెప్పుతో కొట్టినట్టు తీర్పునిచ్చారన్నారు. కాగా గత ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గానూ 11 కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఇక నల్గొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని కేసీఆర్ మోసం చేస్తే నల్గొండ ప్రజలు భూపాల్ రెడ్డిని ఇంటికి పంపించారు.ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడిన స్టేట్‌మెంట్ వినలేదా హరీష్ అని కోమటిరెడ్డి ఫైరయ్యారు. ఆంధ్ర సీఎం చెప్పాక కూడా తమ మీద నింద వేస్తే ఎలా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాను మోసం చేసిన జగదీష్ రెడ్డికి ముఖం లేకనే ఇవ్వాళ సభకు రాలేదన్నారు.కృష్ణా జలాల విషయంలో కానీ, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు విషయంలో కానీ కేసీఆర్ నల్గొండ ప్రజలను మోసం చేశారని.. ముక్కు నేలకు రాసి, నల్గొండ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశరు. ఆ తర్వాతే నల్గొండ సభకు రావాలన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. కేసీఆర్‌ను విమర్శించడం సరికాదన్నారు.

## బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసింది

**బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్**

హైదరాబాద్,ఫిబ్రవరి12: నెహ్రూ నుండి మొదలు పెడితే రాజీవ్ గాంధీ వరకు ఓబీసీ లకి, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేశారన్నారు బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా మోడీ కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారన్నారు. బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసిందని ఆయన మండిపడ్డారు. మోడీ ప్రశ్నలకి రాహుల్ గాంధీ తో సహా ఎవరు సమాధానం చెప్పలేదని, కాంగ్రెస్ అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎస్సీ ఓట్ల కోసం తాపత్రయ పడుతున్నదన్నారు లక్ష్మణ్. మోడీ నీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు అవమానిస్తున్నారని, కర్పూరీ ఠాకూర్,చరణ్ సింగ్, పీవీ నరసింహా రావు కి భారత రత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు లక్ష్మణ్. రామాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఎందుకు బహిష్కరించింది చెప్పలేదని, హిందువులను ఆ పార్టీ అవమానించిందన్నారు ఎంపీ లక్ష్మణ్. హిందువుల ను, దేవి దేవతలను అవమంచడమే సెక్యులరిజం అని ఆ పార్టీ భావిస్తోందని ఆయన మండిపడ్డారు. అసదుద్దీన్ అసలైన మతతత్వ వాది అని, హిందత్వం కోసం పనిచేస్తున్న ఏ వర్గాలను మోడీ ప్రభుత్వం విస్మరించలేదన్నారు లక్ష్మణ్. %దీ=ూ% కేశవ రావు కూడా అయోధ్య రామ మందిరం పై పార్లమెంట్ లో చర్చిస్తే తప్పు పడుతున్నారన్నారు. వీళ్లకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. అయోధ్య పర్యాటక, ఆధ్యాత్మిక రంగంగా వెలుగొందుతోందని అన్నారు. రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. హిందువులను, హిందూ దేవుళ్లను విమర్శించడమే కాంగ్రెస్ లౌకిక వాదమని ఆరోపించారు. రాముడు మీద కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని.. త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పని చేస్తుందనీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విమర్శిస్తున్నారన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక, బస్సు యాత్రలపై ఎన్నికల కమిటీ సమావేశాల్లో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఎండగట్టడమే లక్ష్యంగా యాత్రలు నిర్వహిస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు.

## రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్
# అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సాతాల గోపాల్

– శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకుని కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా సాతాల గోపాల్ ఎన్నికైనా సందర్భంగా శ్రీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకుని కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సతాల గోపాల్, బోధస్ నరసింహ మరియు రవి నారాయణ రెడ్డి నగర్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# 16న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా,రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక చట్టాలను పరిరక్షించాలని కోరుతూ దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాలు జాతీయ అఖిలపక్ష జేఏసీల పిలుపు మేరకు ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష రాములు, ఏఐటియుసి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద ఏఐటీయుసీ నిజాంపేట్ మున్సిపల్ అధ్యక్షులు ఆశి యాదయ్య అధ్వర్యంలో సమావేశం జరిగింది. అనంతరం గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఏఐటీయూసీ ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అనేక పోరాటాలు , హక్కుల ద్వారా సాధించుకున్న 44కార్మిక చట్టాలను క్రోడీకరిస్తూ.. నాలుగు చట్టాలుగా మార్చడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ. కార్మిక హక్కులను చట్టాలను తు%శీ%గలో తొక్కుతున్నారని, వారు అన్నారు. కనీస వేతనం చట్టం అమలు చేయాలని, వందరోజుల పని దినాన్ని 200 రోజులకు పెంచాలని, వారి వేతనం పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , రైతు నల్ల చట్టాలను వెనకకు తీసుకోవాలని, తదితర అనేక డిమాండ్స్ పై ఈనెల 16న అన్ని కార్మిక ,రైతు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, బాలకృష్ణ, నాగయ్య, జితయ్య, కృష్ణ, వెంకటేష్, బాగ్యమ్మ, నర్సమ్మ , యాదమ్మ, కౌసల్య, అమురుతమ్మ, ఎల్లమ్మ, సత్యమ్మ, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి చేవెళ్ల ఎంపీపీ

– టిఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతోనే పార్టీ మార్పు

– చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి



**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** టిఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేనందువలన బిజెపి పార్టీలోకి వెళు న్నానని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ విజయలక్ష్మి భర్త రమణారెడ్డి వెల్లడించారు. వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన తగిన గుర్తింపు లేదని ఆ కారణంగానే పార్టీ మారుతున్నానని అన్నారు. ఫిబ్రవరి 15 వ తేదీన కేజిఆర్ గార్డెన్ లో బిజెపి పార్టీ నిర్వహిస్తున్న సమావేశంలో చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెల రాజేందర్ హాజరు కానున్నరన్నారు.

ఈ నేపథ్యంలో ఎంపిపి మాల్గారి విజయలక్ష్మి రమణరెడ్డి తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

# పాలమూరు ఎంపీ ఓ గంగిరెద్దు..!

– పార్లమెంటులో పాలమూరు వాయిస్ ఎక్కడ..?

– బీఆర్ఎస్‌ను బొంద పెట్టాం ఇక బిజెపితో లడాయి

– పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ఉండాలి

– ఎమ్మెల్యే శంకర్, వంశీచంద్ రెడ్డి మంచి జోడేడ్లు





**కొత్తూరు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఎప్పుడైనా మీరు చూసినరా..? కనీసం ఫోటోలో నైనా చూసింద్రా అంటూనే అసలు షాద్ నగర్ లో గత ఎమ్మెల్యే ఆయన ఫోటోలు ఎక్కడ పెట్టాడు..? “డుడూ బసవన్న”లా ..ఓ గంగిరెద్దును ఎంపీగా పెట్టారని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటు సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. పాలమూరు న్యాయ యాత్ర షాద్ నగర్ నియోజకవర్గంలో సోమవారం రెండవ రోజు కొనసాగిస్తున్న సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొందుర్గు మండలం ఆగిర్యాల, పాత ఆగిర్యాయాల, వెంకిర్యాల తదితర గ్రామాలలో న్యాయ యాత్ర కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి వీరితోపాటు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తంగేళ్లపల్లి గ్రామంలో జరిగిన గ్రామ-సభలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ తీరు తెన్నులను ఎండగట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చిప్ప చేతికిచ్చిందని, ఆ చిప్ప కూడా మొత్తం నాకిపోయారని అన్నారు. ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్, కూతురు కవిత, కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు, సంతోష్ రావు, ఈ ఐదుగురు రాష్ట్ర ఖజానాను దోచుకు తిన్నారని విమర్శించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు కుర్చీ వేసుకుని కడతామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమయ్యాడని? ప్రశ్నించారు. లక్ష ఎకరాలకు నీరు పారిస్తా అన్న కెసిఆర్ ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. చెంచాడు మట్టి కూడా తీయలేని అసమర్థుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. కుర్చీ వేసుకుని ప్రాజెక్టు కడతానని చెప్పిన కేసిఆర్ ఆ కుర్చీని ప్రగతి భవన్ లో పెట్టాడని అన్నారు. అదే కుర్చీని తీసుకెళ్లి మళ్ళీ ఇప్పుడు ఫామ్ హౌస్ లో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బొంద పెట్టిందని అన్నారు. ఉన్న టిఆర్ఎస్ పార్టీ పేరును మార్చుకొని బీఆర్ఎస్ గా మార్చారని ఇప్పుడు అది కూడా తుడిచిపెట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. పార్లమెంటులో పాలమూరు గొంతులు వినిపించాల్సిన ఎంపీ డుడు బసవన్నల ఉన్నాడని ఎన్నడైన గ్రామాల్లో అతన్ని చూశారా అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులకు పదవులు ఇచ్చి ప్రయోజనం లేదని అన్నారు. పాలమూరు గొంతు వినిపించాలంటే చల్లా వంశీచంద్ రెడ్డి లాంటి యువనేతను ఎన్నుకుంటే పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా కూడా లభిస్తుందని అన్నారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి గంగిరెద్దు అయితే వంశీచంద్ రెడ్డి పొడిచే ఎద్దని పార్లమెంటులో మన హక్కులు పోట్లాడి సాధిస్తాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాలేదు అప్పుడే కొంతమంది బేకుఫ్ గాళ్లు ప్రభుత్వం పడిపోతుందని అంటున్నారని త్వరలోనే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము రాబోతుందనే విషయం మరచిపోతున్నారని అన్నారు. ప్రజల ఖాతాలకు డబ్బులు పంపిస్తామన్న మోడీ ఏమయ్యాడని అన్నారు. మళ్ళీ మోడీ వస్తే ఇక దేశంలో సజావుపాలన కొనసాగదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వస్తే అభివృద్ధి చేసేందుకు ఎన్నో నిధులు వస్తాయని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే శంకర్ పార్లమెంటులో వంశీచంద్ రెడ్డి ఎంపిక అయితే ఇద్దరు జోడేడ్లలా పనిచేస్తారని పాలన సజావుగా కొనసాగుతుందని అన్నారు. బీఆర్ఎస్ విధివిధానాలు ప్రజలు గుర్తించారని ఇక ఆ పార్టీకి స్వస్తి పలికి కాంగ్రెస్ కు ప్రజలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం హామీ నెరవేర్చబోతుందని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళల ప్రయాణం, పది లక్షల ఆరోగ్యశ్రీ కార్డు పూర్తి చేశామని ఇక 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకు సిలిండర్ త్వరలోనే ఇవ్వబోతున్నామని అన్నారు..

## బాదితునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన
# శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పార్ట్, లోని పాపిరెడ్డి నగర్ నివాసి గుజ్జాల శ్రీనివాస్ రెడ్డి %ూ/ా% రాంరెడ్డి, ప్రమాద వశత్తు తన కుడి కాలు తొలగించాల్సి వచ్చింది. తనకు అబోణి ఏమినేషన్ శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కాలును అమర్చాలని నిమ్స్ దవాఖాన వైద్యులు తెలుపగ తను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను సంప్రదించగ, ముఖ్యమంత్రి సహాయానిదికి ధరకాస్తూ చేయించగా రూపాయలు రూ. 1,25000 లక్ష ఇరువై అయిదు వేయిలు మంజూరు అయినవి అట్టి చెక్కును శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా సోమవారం గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో అందచెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, వనం ఆంజనేయులు, ఎల్లారెడ్డి, సులోచన, అశోక్ చారి, శాంసుందర్ రావు పాల్గొన్నారు.

## శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి )** జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీవారి 53వ బ్రహ్మోత్సవాలు 13,14, 15 తేదీలలో జాతర ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం నేతృత్వంలో మగ్గంపై నేర్చిన చేనేత పట్టు వస్త్రాలను సోమవారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ సమీపంలో గల శ్రీ శివ పంచాయతన మార్కండేయ దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం జగద్గిరిగుట్ట బస్ స్టాప్ నుండి పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి ఊరేగింపుగా తరలివెళ్లి శ్రీవారి దేవాలయంలోని ప్రధాన అర్చకులు మాడభూషిని రామాచార్యులు, దేవాలయ ఈవో. కృష్ణమాచార్యులు ధర్మకర్తల మండలి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మశాలి కులస్తులు స్వయంగా మగ్గంపై నేర్చిన పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పద్మశాలి కులస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,సంఘం అధ్యక్షులు భోగ రాజేష్ నేత,సభ్యులు మునిపల్లి జనార్ధన్, పల్లె దత్తాత్రేయ,నారా నరేందర్,మాయకోటి ప్రభాకర్, మహిళలు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ నిర్మాణం

### – ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** వివేకానందనగర్ కాలనీలోని వివేకానందనగర్ రిక్రియేషన్ సెంటర్ ఆవరణలో కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం సంగీత్ నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఫంక్షన్ హాల్ ను తనసొంత నిధులతో నిర్మించారు. సోమవారం శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తన తండ్రి, కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ నిర్మించడం సంతోషంగా ఉందని అన్నారు. వివేకానంద నగర్ కాలనీ దినదిన అభివృద్ధి చెందుతున్న దృశ్య కాలనీవాసులు అందరికీ ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి తోడ్పాటుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృశ్యా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలనీ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నిర్మించిన ఫంక్షన్ హాల్ ను కాలనీ సభ్యులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, సెక్రటరీ నాదెళ్ల వెంకటేశ్వర రావు, శివ ప్రసాద్, కమిటీ సభ్యులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత దుర్గారాణి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** సామాజిక రంగంలో విశేష సేవలు అందిస్తోన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అడకులపల్లి దుర్గారాణికి ప్రతిష్టాత్మకమైన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు వరించింది. మంగళవారం నగరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ జడ్జి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ చేతుల మీదుగా దుర్గారాణి అవార్డు స్వీకరించారు. అనంతరం దుర్గారాణి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. అవార్డును ప్రధానం చేసిన జడ్జి వేణుగోపాల్, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యవోలు రాంబాబు, విశ్రాంత ఐఏఎస్ బి.లక్ష్మీకాంతం, నేరెళ్ళ మాల్యాద్రి, పి.మదన్మోహన్, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు ప్రభృతులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు గ్రహీత దుర్గారాణిని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు కలసి అభినందనలు తెలిపారు.

## ఘనంగా ముమ్మారెడ్డి జన్మదిన వేడుకలు




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, కూకట్ పల్లి మరియు పరిసర ప్రాంతాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నటువంటి సేవా తత్పరులు, మంచి వ్యక్తి, మృదుస్వభావి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదినం సందర్భంగా మోతీ నగర్ జనసేన ఆధ్వర్యంలో జీవోదయ హోమ్ ఫర్ చిల్డ్రన్ (అనాధ శరణాలయం) లో సోమవారం ఆయన పుట్టినరోజు వేడుకలు అనాధ బాలికల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మోతీనగర్ జనసేన అనాధ శరణాలయానికి కావలసినటువంటి నిత్యావసరాలను అందించారు. ఈ కార్యక్రమంలో యడ్ల వెంకట నరసింహారావు, మత్తి శ్రీనివాస్, మట్టా శ్రీనివాస్, కుంపట్ల రాంబాబు, బడే విశ్వేశ్వరరావు, కాగితాలా వెంకటేశ్వరరావు, బండికల్లు శ్యాం ప్రసాద్, సింహాద్రి రాధాకృష్ణ, చిట్టి బాబు, నిట్ట భాస్కర్, రామకృష్ణ, ఏ విజయ్, షేక్ మీరావాలి, మహేష్, దామోదర్, వెంకట శ్రీధర్ ఇతర జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### – కూకట్‌పల్లి ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి



**బాలానగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్యారంటీలో భాగంగా సోమవారం ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి బాలానగర్ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ బిల్, సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, చెన్నయ్య, రాజు, సత్యం, నాగేష్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో,నులిపురుగుల ప్రోగ్రాం విజయవంతం చేద్దాం

### – సంబంధిత శాఖ అధికారులతో సమావేశమైన జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ దామోదర్





**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** విటమిన్ ఏ నుల్లి పురుగుల పల్స్ పోలియో కార్యక్రమాలను విజయవంతం చేయాలని డిప్యూటీ డిఎంహెచ్వో దామోదర్ అన్నారు. ఫిబ్రవరి మార్చి నెలలో జరుగనున్న పల్స్ పోలియో... జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో సంబంధిత శాఖ అధికారులతో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. టంగుటూరు శంకరపల్లి చందన్ వల్లి షాబాద్ ఆలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. షాబాద్ శంకర్పల్లి చేవెళ్ల మండలాలలో ఫిబ్రవరి 13నుండి 19వ తేదీ వరకు విటమిన్ "ఏ"క్యాంపెయిన్ ప్రోగ్రామ్ డివిజన్లోని అన్ని గ్రామాల్లో 9 నెలలు మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలకు అందించే కార్యక్రమాన్ని గూర్చి సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. వైద్య సిబ్బందితో జాతీయ నులి పునుల దినోత్సవం ఫిబ్రవరి 20 నుండి 27 వ తేదీ వరకు 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు గుళికలు (టాబ్లెట్స్) అందిస్తామన్నారు. మర్చి 3 నుంచి 5వ తేదీ వరకు జాతీయ పల్స్ పోలియో ప్రోగ్రాం కార్యక్రమం ఎంపీడీవో ఎంఈఓ ఐసిడిఎస్ లేబర్ డిపార్ట్మెంట్ ఆర్టిసి రెవెన్యూ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో సమన్వయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సహకరించి విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్లోని అందరు వైద్యాధికారులు ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేజిబివి, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి

### – తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ్ – సరైన సమయానికి జీతాలు రాక ఇబ్బందులు



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కేజీబీవీ, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ, ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది కొన్ని నెలలుగా సరైన సమయానికి జీతాలు రాక కుటుంబ నిర్వహణకు ప్రతినెల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మ–రోవైపు ప్రతి నెల ఉండే ఈఎంఐలు చెల్లించడానికి ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఒకటిన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చినా వేళకు జీతాలు రావడం లేదని చాల మంది కేజీబీవీ ఎస్ఎస్ఎ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు.

# ఆత్మ రక్షణకు కరాటే ఆయుధం వంటిది






**మొయినాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** బాలికల ఆత్మ రక్షణకు కరాటే ఒక ఆయుధం వంటిది అని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల చేవేళ్ళ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. మండల పరిధిలోని తోలుకట్ట సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బి.ప్రసన్న వాణి కరాటేలో బంగారు పతకం సాధించింది. వికారాబాద్ పట్టణంలో జరిగిన నేషనల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2024 పోటీలు జరిగాయి. ప్రసన్న వాణి కరాటేలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, సర్టిఫికెట్ పొందారు. గురుకుల బాలికల పాఠశాలకు మంచి పేరు తెచ్చారని అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రసన్న వాణిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో బాలురతో సమానంగా రాణించాలని అన్నారు. విద్యతోపాటు క్రీడల్లోనూ, కరాటేలోను బాలికలు రాణించాలని అన్నారు. ఆత్మ రక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు, పరీక్షల సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ తల్లితండ్రుల అనుమతి తీసుకుని పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి పాఠశాలకు పేరు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల/కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కల్పనా, అమరావతి, అనిత, శ్వేతా, కృష్ణవేణి, ఇందిరా, లావణ్య, కవిత, పద్మ, సంధ్య, లక్ష్మి, జ్యోతి, సోనా, తులసి, పిఈటి ప్రత్యుష, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ళలో షార్ట్ సర్క్యూట్! ఇల్లు దగ్ధం

### – మానవత్వంతో బాధిత కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం





**చేవెళ్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలకేంద్రంలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సన్నాయి శ్రీనివాస్ ఇల్లు దగ్ధమైంది. ఇంట్ల సామగ్రి పూర్తిగా కాలిపోయింది. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడింది. బాధితున్ని భార్య సన్నాయి రాధిక చేవెళ్ల శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో పని చేస్తు జీవనం సాగిస్తుంది. బాధిత కుటుంబానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి మానవత దృక్పథంతో రూ. 20 వేలు, ఆలయ పూజార్లు శ్రీకాంత్, శ్రీపాద్ 10000, మాజీ వార్డ్ సభ్యులు స్వరూప శ్రీనివాస్ 5000 అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు దాతలు తోచిన సహకారం అందిచగలరని కోరారు.

### గాంధీనగర్ ఇండస్ట్రీయల్ "స్టార్ ఎంటర్ ప్రైజెస్" కార్మికులకు న్యాయం చేసిన

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రియల్ "స్టార్ ఎంటర్ ప్రైజెస్" కంపెనీలో లో ఇద్దరు కార్మికులు ఒకరు రహీం భాష, మరొకరు ఎస్ కే పాషా, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవారు. కొన్ని అన్నివార్య కారణాలవల్ల కంపెనీ యజమాన్యం పనిలో నుంచి ఇద్దరు కార్మికులను తీసివేశారు. కార్మికులకు గత ఐదు నెలల క్రితం సెప్టెంబర్ నెల రావలసిన వేత్తనం ఒక నెల ఒక్కొక్కరికి 25000/-చొప్పున మొత్తం ఇద్దరికీ 50 వేల రూపాయలు రావాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు తమకు తెలిసిన కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే కార్మిక నాయకుడు రవి సింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యొక్క యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికులకి రావాల్సిన ఇద్దరికీ కలిపి మొత్తం 50 వేల రూపాయలు, ఇప్పించారు. వెంటనే కార్మికులు రహీం భాష, ఎస్ కే పాషా, రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తే ప్రజాప్రతినిధులుకు గుర్తింపు వస్తుంది

### – మండల వ్యవసాయ అధికారి, ముర్తుజాగూడ ప్రత్యేక అధికారి రాగమ్మ



**మొయినాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తే ప్రజాప్రతినిధులకు గుర్తింపు వస్తుందని మండల వ్యవసాయ అధికారి, ముర్తుజాగూడ ప్రత్యేక అధికారి రాగమ్మ అన్నారు. సోమవారం ముర్తుజాగూడ గ్రామపంచాయతీ ఆవం- ణలో మాజీ సర్పంచ్ చప్పిడి మాణమ్మ చేతుల మీదుగా పంచాయతీ పాలక వర్గాన్ని ఘనంగా సత్కరించారు. ముందుగా మాణమ్మను ముర్తుజాగూడ ప్రత్యేక అధికారి రాగమ్మ, పంచాయతీ కార్యదర్శి లావణ్యలు సన్మానించారు. ఈ సందర్భంగా మాణమ్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ఐదు సంవత్సరాలపాటు పంచాయతీ పాలకవర్గం, కో ఆప్షన్ సభ్యులు, ప్రజలు ఎంతో సహకరించారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, సి సి రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగు కాలువలు, హరితహారం నిర్వహించి, గ్రామాభివృద్ధికి అంతా సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ వసంత, వార్డు సభ్యులు అనురాధ, సరళ, కృష్ణారెడ్డి, గోపాల్, మోసిన, గణేశ్తో పాటూ కోఆప్షన్ సభ్యులు రాంచంద్రారెడ్డి, పాలమాకుల క్రిష్ణయాదవ్, మమతాలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకుల గుంతల సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, వద్దే రమేష్, పెంటారెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 13న చలో నల్లగొండ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**రాజాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ వింగ్ నాయకులు కార్యకర్తలు, అందరు తరలిరావాల్సిందిగా మనవి మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనాన్ని ఎండగట్టి నీటి హక్కులను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ , మాజీ మంత్రి వర్యులు డాక్టర్సి సి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చరు అందుకని మండల %దీ=ూ% పార్టీ యూత్ వింగ్ నాయకులు రేపు ఉదయం రాజాపూర్ నుండి 9:00 గంటలకు బయలుదేరాలని భారత రాష్ట్ర సమితి రాజాపూర్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు.



# గుడ్ షెఫర్డ్ స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి )** సూరారం విఐపి ఫంక్షన్ హాల్ లో గుడ్ షెఫర్డ్ స్కూల్ 35వ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి గుడ్ షేఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్తి స్కూల్ అధినేత కరుణనితి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు 35 సంవత్సరాలు ఈ స్కూల్లో చదివి అనేక వృత్తుల్లో స్థిరపడినటువంటి వాళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమని కరుణానిధి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా వాళ్ల వ్యక్తిగత జీవితాలను చూసుకుంటేనే సమాజానికి ఒక మంచి సందేశం ఇచ్చే రీతిగా ఉండాలని పేద బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే సేవా దృక్పథంతో ఉండాలని మాట్లాడుకోవడం జరిగింది.ఎం. వి మల్లేష్ మాట్లాడుతూ తనతోపాటు చదువుకున్న విద్యార్థినులకు తన తోబుట్టువులని తన అక్క చెల్లెళ్లతో సమానంగా చూసేవాడిని అని వారికి చీరలు పెట్టి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి గుండ్ల దామోదర్, పూర్వ అధ్యాపకులు రాజేశ్వరి, మౌని ,నరసింహ, సుజ్ఞాన్, ప్రభావతి, సీతారాం లు పూర్వ విద్యార్థులు , రాజేశ్వరి, రమాదేవి, భారతి, పద్మ, పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# గృహజ్యోతి పథకానికి ఆధార్, రేషన్ నెంబర్ల ఆన్లైన్

### డీఈ యాదగిరి, ఎఈ సందీప్ కుమార్

**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** గృహజ్యోతి పదకం అమలులో భాగంగా ఇబ్రహీంపట్నం డీఈ యాదగిరి, యాచారం ఎఈ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్ ల అనుసంధానం కోసం విద్యుత్ వినియోగదారుల నుంచి ఆధార్, రేషన్ కార్డులు ఇతర వివరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాల్ గ్రామ పంచాయతీలో సోమవారం ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రజా పాలన ధరఖాస్తు రసీదు, ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ మీటర్ ల నెంబర్లు (ఆన్లైన్) కంప్యూటరీకరణ ప్రక్రియ చేపట్టడం జరిగిందని డీఈ, ఎఈ అన్నారు. విద్యుత్ వినియోగదాలు అవసరమైన అన్ని నెంబర్ల వివరాలను తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు శ్రీనివాస్, దేరంగుల రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉమ్మడి మండలాల ఆటో యూనియన్ ఎన్నిక..!

– ఏఐటీయూసీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఎండి షకీల్



నందిగామ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): కొత్తూరు నందిగామ మండల ఆటో యూనియన్ ఇన్చార్జిగా ఎండి షకీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“ఆటో యూనియన్ సభ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని అన్నారు. అనంతరం యూనియన్ సభ్యులను సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ కమిటీ సంఘం సభ్యులు ప్రతినెల కమిటీ కృషి చేయాలని అన్నారు.

# బదిలీ అయిన ఎంపిడిఓ

– శేషగిరి శర్మకు సన్మానం



పరిగి, ఫిబ్రవరి 12: (ప్రజా జ్యోతి) పరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ నల్గొండ జిల్లాకు బదిలీ అయినారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపిడిఓ శేషగిరి శర్మ ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బందితో కలసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కరణం అరవింద రావు, ప్రవీణ్ రెడ్డి, అలాగే మండల పంచాయతీ అధికారి డి. దయానంద్ పాల్గొన్నారు.

## కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

– సరైన ఆహారం అందించకపోవడం, పారిశుద్ధ్య లోపంతో విద్యార్థులకు జాండిస్

– పిడిఎస్ యు పిఒడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త గడి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో విద్యార్థినులకు 30 మంది వరకు జాండీస్ రావడం 250 మంది నుండి 300 మంది వరకు లక్షణాలు కనిపించడం అనేది పూర్తిగా పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు ఇతర సిబ్బంది యొక్క వైఫల్యమైనని ఈ నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత ల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. గురుకుల పాఠశాలలోని పారిశుద్ధ్య లోపం ఉందని అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. గతంలో విద్యార్థిని చనిపోయిన సంఘటన కూడా ఇదే హాస్టల్లో జరగడం జరిగింది అని అట్టి విషయాన్ని కూడా కలెక్టర్ కి దృష్టి సారించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, ప్రకాష్ లు పాల్గొన్నారు.

## ఖమ్మంకు తరలివెళ్ళిన మునిపల్లి టిపిటిఎఫ్ నాయకులు




మునిపల్లి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) అంతరాలు లేని అందరికి సమాన విద్య,ఉపాధ్యాయుల మరియు విద్యా రంగ సమస్యల సాధనలో భాగంగా ఖమ్మం లో చేపట్టిన టి పి టి ఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు మునిపల్లి మండలం నుండి ఉపాధ్యాయులు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు పి.భాస్కర్, ఎండీ ఖంరోద్దీన్, జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు నీలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, మహిళా నాయకురాలు గీతా మాలిని, ఉపాధ్యాయులు దేవదాస్, దుర్గయ్య, సాయిలు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర బదిలీ

– కొత్త డిపిఈఓగా కె విజయ భాస్కర్ నియామకం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. నవీన్ చంద్ర బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా పనిచేస్తున్న కె. విజయ భాస్కర్ను వికారాబాద్ జిల్లా డిపిఈఓగా నియమించారు. ఎక్సైజ్ సీఐల బదిలీలు పరిగి, తాండూరు ఎక్సైజ్ సీఐలు జి.చంద్రశేఖర్, బి. అనంతయ్య, వికారాబాద్ డిజిఎఫ్ సీఐ దస్వంత్ రెడ్డిల ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారి స్థానాల్లో పరిగి ఎక్సైజ్ సీఐగా పి.నీరజదేవి, తాండూరు ఎక్సైజ్ సీఐగా ఎల్. బాలగంగాధర్లను నియమించారు. అదే విధంగా డిస్టిక్ టాస్క్ ఫోర్స్ టీం సీఐగా కె.శ్రీనివాస్ ను నియమించారు.

## మోసపూరిత నినాదాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికిషన్ – సమ్మె, బంద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ నేపథ్యంలో సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఆ నాయకులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు మేరకు సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లైనా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినా ప్రజలకు ఏమి ఒరగలేదని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలికి వదిలేశారని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాపనే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి అనేక సమస్యలు నానాటికీ పెచ్చరిల్లిపోతున్నాయని అయినా కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల. సత్యనారాయణ, ఎం. జె ప్రకాష్ కారత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సొసైటీ చైర్మన్‌కు అవమానం

– కారకులైన వారిపై జిల్లా కలెక్టర్‌కు, జడ్‌పిసిఈఓకు పిర్యాదు చెయ్యనున్నట్లు వెల్లడి



మునిపల్లి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :మండలంలోని ఏకైక సొసైటీ అయిన పెద్దచెల్మెడ సహకార సంఘం చైర్మన్ పద్మ దుర్గయ్య ను అధికారులు అవమానించారు. వివరాలలోకి వెళ్తే... ఆదివారం నాడు మంత్రి దామోదర రాజనర్సింహ మునిపల్లి మండలం లోని మునిపల్లి, పెద్ద చెల్మెడ, బుదేరా, కంకోల్, తాటిపల్లి, చీలపల్లి లలో అభివృద్ధి పనులు ప్రారంభించడానికి వచ్చిన విషయం తెలిసిందే. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన శిలా ఫలకాలలో ఆయన పేరు వేయకుండా అధికారులు అవమానించారు.కాగా దుర్గయ్య స్వగ్రామం అయిన పెద్దచెల్మెడలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలకు 4కోట్ల 35 లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరైనాయి.తమ గ్రామాభివృద్ధి కోసం మంత్రిని అనేక సార్లు కోరానని, కావాలని తన పేరు లేకుండా చేశారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాగా దుర్గయ్య స్వగ్రామం అయిన పెద్దచెల్మెడలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలకు 4కోట్ల 35 లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరైనాయి.తమ గ్రామాభివృద్ధి కోసం మంత్రిని అనేక సార్లు కోరానని, కావాలని తన పేరు లేకుండా చేశారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని ప్రతి కార్యక్రమంలో తన పేరు ఉండేదన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించిన అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలా ఫలకాలలో తన పేరు ఉండేదన్నారు.తాను కాంగ్రెస్ కు చెందిన వాడిని అయినప్పటికి తనను విస్మరించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. శిలా ఫలకం పై తన పేరు వేయక పోవడానికి కారకులైన వారి పై జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

### కంకోల్ ఉర్దూ మీడియం

# జడ్పీహెచ్ ఎస్ పాఠశాల పిఇటీ షారోన్ మృతి



**మునిపల్లి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** మునిపల్లి మండలం కంకోల్ ఉర్దూ మీడియం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో పిఇటీ గా విధులు నిర్వహిస్తున్న షారోన్ (53)మృతి చెందారు. గత నెల 5న పాఠశాలలో స్పృహ తప్పి పడిపోయాడు. ఆయనను సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.డాక్టర్లు తలకు ఆపరేషన్ చేశారు.అప్పటి నుంచి ఆయన కోలుకోలేదు. సోమవారం నాడు సాయంత్రం ఆయన మృతి చెందారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి అందజేశారు. ప్రజావాణిలో 149 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపడం జరుగుతోందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని ప్రజావాణికి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకొని రావాలని స్పష్టం చేశారు. రైతులు భూ సర్వేల గురించి దరఖాస్తు చేసేటప్పుడు కలెక్టర్ కు లేదా అదనపు కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

### రైతు, కార్మిక సంఘాల నాయకులు సాగర్, వెంకట్రాములు



**యాచారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తు ఈనెల 16 న జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆ నాయకులు మాల్, తమ్మలోని గూడల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరుస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తొలగించేందుకు చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని ఈ నేపథ్యంలో అధిక సంఖ్యలో కూలీలు పనికి వెళ్లకపోయే పరిస్థితి దాపురించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఈనెల 16న జరిగే గ్రామీణ బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యకాస జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, మండల అధ్యక్షులు కె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగిరాల శ్రీనివాస్ కు నేషనల్ అర్చక రత్న పురస్కారం

### - జిల్లా మాజీ అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** బహుజన సాహిత్య అకాడమీ 7వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలో అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధ కృష్ణ అలాగే ప్రజాకవి గాయకుడు మిట్టపల్లి సురేందర్ చేతుల మీదుగా సిద్దిపేట జిల్లాకు చెందిన నాయిబ్రాహ్మణుడు సింగిరాల శ్రీనివాస్ అర్చక రత్న స్పెషల్ అవార్డు ఆదివారం అందుకున్నారు. ఇందుకు ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ చేసే ఆధ్యాత్మిక కార్యక్రమాలను, అర్చకత్వాన్ని, జ్యోతిష్య శాస్త్రాలలో, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు ఈ అవార్డు ఇచ్చిన బిసి సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మా సంఘీయుడైన సింగిరాల శ్రీనివాస్




ని అర్చక రత్న పురస్కారం వరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్ గౌడ్, కర్ణాటక అధ్యక్షులు వెంకమ్మ, కేరళ అధ్యక్షులు కళా రాణి, మధ్యప్రదేశ్ అధ్యక్షులు మన్సరే, అస్సాం అధ్యక్షులు చంద్ర బర్మన్, తమిళనాడు అధ్యక్షులు కార్తి కేయ, మణిపూర్ లనాజిత్ సింగ్, శ్రావణపెల్లి శ్రీనివాస్, మహారాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రచందన్వర్, బలయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

# పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలి

### - టిటిఐ ఏసిపి శంకర్ రాజు




**ఖైరతాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ రాజు అన్నారు. సోమవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా బేగంపేట్ గీతాంజలి స్కూల్, విద్యార్థులకు రోడ్డు భద్రత, నియమాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, నియమాల గురించి విద్యార్థుల బోధనాంశాలలో కూడా చేర్చాలి అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి , రోడ్డు దాటనప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలి అని తెలియజేసారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంచుకొని, పెద్దయిన తరువాత వాటిని పాటించాలి అని అన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి మరియు తల్లితండ్రులను, గురువులను పూజించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 విద్యార్థులు, స్కూలు సిబ్బంది ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ అరుణ గుప్త పై దాడి అమానుషం

### - ఆర్య వైశ్య జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షుడు అమర్ గుప్త



**ఖైరతాబాద్:ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్రుల అమర్ గుప్తా తెలిపారు. దీనిని తీవ్రంగా ఖండించారు. ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండాన్ని కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి అమానుష చర్యలకు పాలుపడుతున్నారని ఆరోపించారు. ఒక మహిళ అని కూడా చూడకుండా ఈవిధంగా వ్యవహరించడం సభ్యసమాజం తలదించుకునే విధంగా చేసిన చర్యను కులాలకు అతీతంగా సమాజంలో అన్ని కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసాల జరిగితే గిట్టుబాటు ధర లభించకపోతే చైర్మన్ కు సెక్రటరీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారని కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అరుణ గుప్త పట్ల జరిగిన ఇలాంటి సంఘటన రాష్ట్రంలో మరే మహిళా పట్ల కూడా జరగొద్దని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మహిళా సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఉమా మహేశ్వరీయాదవ్ నియామకం



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా సేవాదళ్ జాయింట్ సెక్రటరీగా పోతుల ఉమామహేశ్వరీ యాదవ్ నియమితులైనారు. ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాలాజీ దేశా య్ నియామక ఉత్తర్వుల ను జారీ చేశారు.ఈ సంద ర్భంగా సోమవారం ఆమె, మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంత రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పూలమాల, శాలువతో సన్మానించి శుభాభినంద నలు తెలియజేశారు. అనంతరం పోతుల ఉమామహేశ్వరీ వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి, మహిళల ను పార్టీలో చేర్పిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంచేస్తా నని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పటిష్టతకు తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకీ పదవీ బాధ్యతలు అప్పగించిన ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాలాజీదేశాయ్ కు, సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి, మల్కాజిగిరి నియోజక వ ర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయ కుడు బికె శ్రీనివాస్, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు పోతుల వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 12 :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో పద్మశాలీలు శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఘనంగా జరుపుకున్నారు. గద్వాల పట్ట పద్మశాలి సేవా సంఘం, పట్టణ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో ఉదయం 7 గంటల నుండి పూజలు ప్రారంభించారు .మొదటగా శ్రీ భక్త మార్కండేయ స్వామి వారికి అర్చన ,మహా మంగళహారతి ,తీర్థప్రసాదాలు పద్మశాలీలు తీసుకున్నారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి రథోత్సవము పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి మహిళలు కోలాటాలతో, భక్తి కీర్తనలతో, భజన చేస్తూ, భాజా భజంత్రీల మధ్య ఎంతో ఘనంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు, పద్మశాలి కుల బంధువులందరూ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు , గద్వాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు నామాల శ్రీకాంత్ వారి కార్యవర్గ సభ్యులు, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అక్కల రఘు వారి కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం వివిధ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు, మాజీ అధ్యక్షులు కార్యదర్శులు, పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్

– టీఎస్‌పిఎల్ ఐజ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం మరియు ఐజా లో, టిఎస్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ,సంపత్ కుమార్,జిల్లా జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ,క్రీడా అనేది గ్రామాలకు అంకితం కాకుండా తాలూకా,జిల్లా, రాష్ట్ర, ప్రతి ఒక్కరు కూడా అంతర్జాతీయ స్థాయిలో క్రీడ రంగంలో రాణించాలని మాట్లాడారు. క్రీడారంగంలో ప్రతి ఒక్కరు కూడా ఆసక్తి కలిగి ఆడినప్పుడే విజయం మీది అవుతుంది. ఎవరు కూడా ఆవేశానికి పోకుండా మనమంతా స్నేహితులమే అని క్రీడారంగంలో కలిసి కట్టి అడల్లి క్రీడాకారులకు గెలుపు ఓటమి సర్వసాధారణంగా భావించి క్రీడాకారులు ఆడాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అని విధాలుగా ప్రోత్సాహం అందించి క్రీడాకారులను ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేస్తామని సంపత్ కుమార్, జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తది తరలు పాల్గొన్నారు.

# అలంపూర్‌లో జోగులాంబ దేవి జాతర ఉత్సవాలు




**అలంపూర్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో వెలసిన శ్రీ జోగులాంబ దేవి, బాల బ్రహ్మేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర సేవాసమితి వారు తెలిపారు. అలంపూర్ పట్టణంలోని హరిత టూరిజం అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాసమితి వ్యవస్థాపకులు బండారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షులు బండారి వెంకన్న బాబు, జితేందర్ గౌడ్ మాట్లాడారు. ఆలయ పునర్నిర్మాణం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తర్వాత ఇక్కడి ఆలయాలను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈనెల 13, 14 తేదీలలో బ్రహ్మోత్సవాల సందర్భంగా జోగులాంబ జాతర ఉత్సవాలను అందరం కలిసి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ గంటలేశ్వర స్వామి ఆలయం నుండి జాతర ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. కలశాలు సమర్పించే భక్తులకు ఆలయంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని,శ్రీ జోగులాంబ దేవి జాతర ఉత్సవాలను పండుగలా జరుపుకునేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు. 6వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర సేవాసమితి సభ్యులు సుంకన్న నాయుడు, నారాయణ, కే కే సత్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 12 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో వివిధ ప్రాంతల నుండి భూ సమస్యలపై 93 , ఇతర సమస్యలకు సంబంధించి 57, మొత్తం 150 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో దరఖాస్తుదారులకు రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికలకు అన్ని సిద్ధంగా ఉంచాలి

– జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 12 :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్.సోమవారం జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయం లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు (826) ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, (769) కంట్రోల్ యూనిట్స్, (930) వివి ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, రెండు రోజుల్లో మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎఫ్ ఎల్ సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ , నిబంధనలు తూ .చ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయం లో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తో పాటు తహసిల్దార్ లు మంజుల , ధనుంజయ, నరేష్, చైత్యన్య ,ఎన్నికల సిబంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు శాంతినగర్ విద్యార్థిని ఎంపిక




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12:** జిల్లాస్థాయిలో సైన్స్ డే ను పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన పోటీలలో జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని సి, వైష్ణవి చిత్రలేఖనంలో మూడవ స్థానాన్ని సాధించింది, జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని మన జోగులాంబ గద్వాల్ జిల్లా విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికై తన ప్రతిభను చాటుకుంది. దీనికోసం మొదట పాఠశాల స్థాయిలో 07/02/24 నాడు పోటీలను నిర్వహించి అందులోని మొదటి స్థాయి విద్యార్థిని జిల్లా స్థాయికి పంపడం జరిగింది. విజయం సాధించిన విద్యార్థిని వైష్ణవిని పాఠశాల కరస్పాండెంట్ మమత రవి మరియు ఉపాధ్యాయులు గోవిందు,నవీన్,విద్యాసాగర్ ఇతర సిబ్బంది అభినందించారు. కరస్పాండెంట్ రవి మాట్లాడుతూ,వైష్ణవి మా స్కూల్ తరపునుంచి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లిందంటే చాలా సంతోషంగా ఉంది అంతేకాకుండా వైష్ణవి కూడా రాష్ట్రస్థాయి పోటీల్లో పోటీ పడడానికి వెళుతుండగా. అక్కడ ఉన్నటువంటి ఆటల్లో చాలా చురుకుగా చాలా జాగ్రత్తగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని మాట్లాడడం జరిగింది. ఇంకా విద్యార్థులను అనేకమైనటువంటి రాష్ట్రస్థాయి వరకు పోటీపడే విధంగా మా స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులను తయారు చేయడం జరుగుతుందని మాట్లాడడం జరిగింది.

# కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్



**అలంపూర్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12**: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. గెలుపొందిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో అభినందించారు. ఈనెల 11వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ లో మూడవ అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో కీర్తన గోల్డ్ మెడల్ సాధించారు. తేజస్విని, గీతారాణి, అహల్య, గాయత్రి, తన్మయి శ్రీ, ఇంద్రజ సిల్వర్ మెడల్ సాధించారు. జ్యోతి సంధ్యారాణి కాంస్య పథకం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పిడి శైలజా కుమారుని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నాగరాజు, ఉపాధ్యాయులు మాబు సాబ్, బై రోజు రాజశేఖర్, శ్రీధర్, రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కండేయ స్వామి చరిత్రను తెలుసుకోవాలి

– అవాలతో మార్కండేయున్ని అద్భుతంగా రూపొందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



**రాయపోల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** మార్కండేయ స్వామి జయంతి ని పురస్కరించుకుని ఆవాలను ఉపయోగించి 3రోజులు శ్రమించి ధ్యానం చేస్తున్న మార్కండేయుని భారీ ప్రతిరూపాన్ని అద్భుతంగా రూపొందించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కండేయస్వామి అల్పాష్కుడు. అతను పదహారు సంవత్సరాలు మాత్రమే జీవిస్తాడని శివుడు వరమిచ్చాడు. ఆ సమయం పూర్తయింది. అప్పుడు మార్కండేయుడు రాత్రిపగలు శివనామ స్మరణతో భజనలతో మహాశివుణ్ణి ఆరాధించుతున్నాడు. అప్పుడు యముడు ప్రాణాలను తీసుకపోనికి వచ్చాడు. మార్కండేయుని మీదికి యమపాషాన్ని విశిరాడు. మార్కండేయుడు శివలింగాన్ని గట్టిగా పట్టుకున్నాడు. యమపాశం మార్కండేయునితో సహా శిలింగానికి పడింది. అప్పుడు శివలింగం పగిలి అందులోనుండి శివుడువచ్చి ఆగ్రహంతో యముణ్ణి తన్నాడు. మార్కండేయునికి చిరంజీవిత్వాన్ని శివుడు ప్రసాదించాడు. యముడు దండంపెట్టి వెనుతిరిగి వెళ్ళాదన్నాడు. మార్కండేయుని చరిత్ర చరిత్రలో నిలిచిందన్నాడు..గత సారి 51కిలోల బియ్యతో చిత్రించానన్నాడు.

# చాకలికుంట కబ్జాను అరికట్టిన రెవిన్యూ అధికారులు

– నక్ష దారి పునరుద్ధరణ – వేగంగా స్పందించిన రెవెన్యూ అధికారులు

– హర్షం వ్యక్తం చేసిన రైతులు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో చాకలి కుంటకట్టను కబ్జా చేస్తున్నారని గ్రామానికి చెందిన కొందరు రైతులు ఈనెల 10వ తేదీన కొండపాక తహాసిల్దార్ చల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన తహసిల్దార్ వెంటనే తన సిబ్బందిని కబ్జాకు గురవుతున్న చోటుకు వెళ్లి సర్వే నిర్వహించి, రైతుల కోరిక మేరకు నక్షా బాటను పునరుద్ధరించాల్సిందిగా ఆదేశించారు. దీంతో సోమవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మండల సర్వేయర్ శేఖర్ తో పాటు మరికొంతమంది రెవెన్యూ శాఖ అధికారులు చాకలికుంట కబ్జాకు గురవుతున్న చోట సర్వే నిర్వహించారు. అనంతరం రైతుల ఫిర్యాదు మేరకు చాలా సంవత్సరాలుగా వాడకంలో లేక, కబ్జాకు గురైన నక్ష బాట కోసం సర్వే నిర్వహించి మార్కింగ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్యను కొండపాక తహాసిల్దార్ చల్లా శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో త్వరగా పరిష్కరించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు కట్ట కింద ఉన్న రైతుల పొలాలలోకి వెళ్లడానికి దారి లేకపోవడంతో చాలాకాలంగా ఇబ్బందులకు గురవుతున్న రైతులు నక్ష బాట పునరుద్ధరణ చేసిన రెవెన్యూ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శివాజీ విగ్రహ పున ప్రతిష్టపాన మహోత్సవానికి హిందూ బాంధవులు కదలిరావాలి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** శివాజీ తల్లి అయిన జిజియా భాయి చిన్నతనం నుండి దేశభక్తిని దేశభక్తిని నూరి పోయడం వల్లే జనాలకు అండగా నిలిచి చత్రపతిగా స్వరాజ్యం స్థాపించగలిగాడని హిందూ వాహిని సంయోజక్ బసవరాజు సత్యం అన్నారు. ఈనెల 19న సిద్దిపేటలోని వెంకటేశ్వర దేవాలయం వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ పున ప్రతిష్ట6 కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో హిందూ వాహిని రాష్ట్ర నాయకులు భూమిరెడ్డి తో కలిసి శివాజీ విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం కరపత్రిక, గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 19 రోజున సాయంత్రం నాలుగు గంటలకు రేణుకా మాత దేవాలయం నుండి వెంకటేశ్వర దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించ తల పెట్టామని తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీ సిద్దేశ్వరానందగిరి స్వామీజీ గారిచే శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. విగ్రహావిష్కరణ తర్వాత సామాజిక సమరసత ప్రముఖ్ అప్పల ప్రసాద్ ప్రసంగం, భోజనాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. హైందవ బందులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగా తెలంగాణ ప్రాంత హిందూ వాహిని రాష్ట్ర సంపర్క సహసంయోజక్ గా కస్తూరి భూ%శీ%రెడ్డిని, రాష్ట్ర సమాచార సేకరణ సహసంయోజక్ గా నరహరి నూతనంగా సిద్దిపేట నుండి ఎన్నికయ్యారు. కస్తూరి బూంరెడ్డి, చల్లా బాల్ రెడ్డి, చినుముల నరహరి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హిందూ వాహిని సిద్దిపేట జిల్లా సంయోజక్ బసవరాజు సత్యం మాట్లాడుతూ కష్టపడ్డ వారికి వాటంతల అవే బాధ్యతలు వస్తాయనేదానికి నిదర్శనం మీరే అని కొనియాడారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి హిందు వాహిని సిద్దిపేట జిల్లా శాఖ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహా సంయోజక్ బండి కిరణ్ కుమార్, జిల్లా నిధి పరశురాములు, కార్యాలయ ప్రముఖ శ్రీకాంత్, పట్టణ సంపర్క ప్రముఖ రాజు ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, సిద్దిపేట నగర సహా సంయోజక్ మ్యూజిక్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న న్యాయవాది వరుకోలు రాజలింగం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకులు, విద్యా వేత్త వరుకోలు రాజలింగం జాతీయ సేవారత్న అవార్డు 2024 అందుకున్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ ఏడవ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మణ్యన్ చేతుల మీదగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతియేటా ప్రజా ఉద్యమ కారులకు సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు ఈ అవార్డును అందిస్తున్నట్లు తెలిపారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాల నుండి 600 మంది ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ కమిటీ సభ్యులు గౌతం, బాల వెంకటేశం, తాపికంటి ఐలయ్య, రంగ కుమార్, స్వామి స్వామి, తాల్లపల్లి సురేందర్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, సంపత్ కుమార్, రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట వైశ్య భవన్ లో ఆదివారం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, యూత్ క్లబ్ మూడు క్లబ్బుల నూతన కార్యవర్గాన్ని జిల్లా వి105ఎ గవర్నర్ భానూరి నర్సింలు ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు, వాసవి కుటుంబ సురక్ష పథకం రూపకర్త వాసవియన్ గోల్డెన్ స్టార్ అయిత రాములు మాట్లాడుతూ వాసవి క్లబ్ లోని వ్యక్తి దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఆదుకోవాలని వచ్చిన ఆలోచనను కొందరి మిత్రులతో పంచుకొనగా అందరూ ముందుకు వచ్చారన్నారు ఈ పథకములో చేరాలనుకునే వ్యక్తి 1000 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకొని 3000 రూపాయలు ఈ పథకంలో జమ చేయాలన్నారు మన జమ చేసిన డబ్బుల నుండి ఒక వ్యక్తి సాధారణ మరణముతో ఒక వ్యక్తి మరణించినచో ఒక్కొక్కరి నుండి 100 రూపాయలు , యాక్సిడెంట్ తో మరణించినచో 200 రూపాయలు తీసి ఆ వ్యక్తి నామినీకి అందజేయడం జరుగుతుందన్నారు వాసవి క్లబ్ లో ఉన్న ప్రతి వ్యక్తి వాసవి కుటుంబ సురక్ష పథకంలో చేరడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, వైస్ గవర్నర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, నేతి వేణు కుమార్, మాంకాల నవీన్ కుమార్, పుల్లూరి శ్రీనివాస్, పుల్లూరి శశాంక్, రీజియన్ 3 చైర్మన్ మంకాల శ్రీనివాస్, సెక్రటరీ మంచాల అభినయ్, కొంపల్లి విద్యాసాగర్, సోమ శివ కుమార్,సోమ వనజ, జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, తోడుపునూరి కృష్ణవేణి, మూడు క్లబ్బుల పిఎస్టీలు, పూర్వ అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ సభ్యులు కొమరవెల్లి అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు,మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ, విద్యా ప్రమాణాలు పాటించని అల్ఫోర్స్ స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని,తప్పుడు అర్హత పత్రాలతో గుర్తింపు తీసుకొని నడుస్తున్న ఆల్ఫోర్స్ పాఠశాలకు పర్మిషన్ ఇచ్చిన ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిద్దిపేటలో జిల్లా విద్యాశాఖ ఏడికి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని నిర్లక్ష్యంగా ఉన్న హుస్నాబాద్ ఎంఇఓ ను సస్పెండ్ చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ఆల్ఫోర్స్ పబ్లిక్ స్కూల్ పై విద్యాధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని,ఆల్ఫోర్స్ స్కూల్ ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.. జీవో నెంబర్ 1 ప్రకారం ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజులను తీసుకోకుండా ఇష్టరీతి లో ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యా బోధన చేస్తున్న టీచర్లకు బీ.ఈ.డి, టేట్ క్వాలిఫికేషన్ లేకున్నా కూడా వారితో విద్యా బోధన చేస్తున్నారని,టీచర్లు విద్యార్థులను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు.. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని,విద్యార్థులకు అనుగుణంగా గ్రౌండ్ లేదని,ఫైర్ సేఫ్టీ లేదని పూర్తిగా విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి పాఠశాల నడుస్తోందని,ఇదంతా విద్యాధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు..ఇప్పటికైన డి.ఈ.ఓ స్పందించి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, ఈ పాఠశాల కు పర్మిషన్ ఇచ్చిన ఎంఇఓ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వేల్పుల ప్రసన్న కుమార్, సిద్ధుల సుమన్ లు ఉన్నారు

# శ్రీ బీరప్ప స్వామి- కామరాతి,అక్క మహంకాళి విగ్రహ ప్రతిష్ఠ





**టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో సోమవారం రోజున కుర్మ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి దేవాయానికి బీరప్ప స్వామి- కామరాతి,అక్క మహంకాళి విగ్రహాల ప్రతిష్ఠ లో భాగంగా డోలు వాయిస్తు ,నృత్యాలు చేస్తూ ,గ్రామంలో పురవీధుల గుండా తిరుగుతూ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సిఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం

### – తిరిగి బాధితులకు అప్పగించిన హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కరు కూడేమేత గీత, లౌద్య హరిలాల్, ఆవుల అభిలాష్, గీకూరు శ్రీకాంత్ గత 10, 15 రోజుల క్రితం వివిధ ప్రదేశాలలో ఫోన్లు పోగొట్టుకాగా వారు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేయగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్స్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తుల వద్ద నుండి ఫోన్స్ స్వాధీనం చేసుకుని సోమవారం తిరిగి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కిరణ్ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## వైష్ణవి మృతి పై సమగ్ర విచారణ

# జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### – కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు



**నారాయణ్ ఖేడ్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్లో సోమవారం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. ఇమామ్ పేట సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల లో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దగ్గుపాటి వైష్ణవి మృతి పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని. ఇమామ్ పేట సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని.కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు ఒక్క ప్రకటనలో మాట్లాడుతూ. కళాశాల ఫేర్వెల్ డే లో యాక్టివ్ గా పాల్గొన్న వైష్ణవి అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడం అనుమానాలను కలిగిస్తుందన్నారు. వైష్ణవినీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకువచ్చిన కళాశాల ప్రిన్సిపాల్,హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు కనీస సమాచార ఇవ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలు రేకెత్తించే విధంగా ఉందన్నారు. వైష్ణవి మృతదేహాన్ని అనాధల హాస్పిటల్ లో పడి వేసి ప్రిన్సిపల్,హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కళాశాల మరియు హాస్టల్ సిబ్బంది విద్యార్థుల ఆత్మహత్యలకి కారకులవుతున్నరని అన్నారు. వైష్ణవి గతంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్ వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. బాధిత కుటుంబాలు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు హాస్టల్లో జరుగుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు సమస్యల పట్ల జిల్లా స్థాయిలో కలెక్టర్ చొరవ చేసుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో జరుగుతున్న ఘటనలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**హుస్నాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించడానికి హుస్నాబాద్ వాసవి క్లబ్ ముందుకు వచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం అల్పాహారం అందించక పోవడం వల్ల ఆకలి వల్ల చదువుపై ఏకాగ్రత కనబరచడం లేదని ఈ విషయంగా దాతలు సహకరించాలని కోరగానే వాసవి క్లబ్ వారు ముందుకు రావడం సంతోషకరమన్నారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షులు నూక సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సాయంత్రం ఆకలితో ఉండడం వల్ల చదువు పట్ల ఆసక్తి ఉండదని కావున ఇలా అల్పాహారము అందించడం వల్ల బాగా చదివి ఎక్కువ మార్కులు సాధిస్తారని తెలిపారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు రాగి కవిత మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి అతి ముఖ్యమైనదని కనుక మీరు చక్కగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మరింత చదువు ఉన్నత శిబిరాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి కొండూరి శ్రీకాంత్, కార్యక్రమ రూపకర్త కొండూరి శ్రీనివాస్ వాసవి వనిత ప్రెసిడెంట్ రాగి కవిత, కార్యదర్శి గౌరిశెట్టి రాణి, కోశాధికారి సంధ్యారాణి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గౌరిశెట్టి సత్యనారాయణ, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకట రమణారెడ్డి, సువర్ణలీల, రాజమల్లు, రమాదేవి, రమేశ్, పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ పై దాడి బాధాకరం

### – మెదక్ జిల్లా ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ మాజీ అధ్యక్షులు పులిమామిడి నవీన్ గుప్త

**అచ్చంపేట ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):**అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని మెదక్ జిల్లా ఆర్యవైశ్య వాసవి సేవాదల్ మాజీ అధ్యక్షులు పులిమామిడి నవీన్ గుప్తా తీవ్రంగా ఖండించారు.ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు తుకాలలో మోసాల జరిగితే గిట్టుబాటు ధర లబించకపోతే చైర్మన్ కు సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు,రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు,ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు,ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు దోషులను శిక్షించేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుపుతామని తెలిపారు,



# ఐటిఐ విద్యార్థి అదృశ్యం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12** ఐటిఐ విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని జాజి తాండ పంచాయతీ లోగల రామాలయం తండాలో జరిగింది ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన పాల్త్య పవన్19 సంవత్సరాలు ఈ మధ్యనే ఐటిఐ పూర్తి చేసి ఇంటి వద్దనే నివాసం ఉంటున్నాడు ఈనెల 10వ తేదీన రాత్రి సమయంలో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో పవన్ బైక్ పై వెళ్లినట్లు తండ్రి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు పవన్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యలను తెలుసుకున్నప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో పవన్ తండ్రి పత్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు

# ఘనంగా ప్రారంభమైన దర్గా ఉత్సవాలు

– హాజరైన మాజీ మంత్రి



**ఝరాసంగం, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )** మండలంలోని బర్దిపూర్ గ్రామంలోనీ పురాతన స్వయంభుగ వెలసిన హజరత్ షానూరే ఇమామ్ దర్గా గంధం ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు మాజీ మంత్రి, జహీరాబాద్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరయ్యారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదార్ సమర్పించారు. వారికి గ్రామస్తులు పూలమాలశాలలతో సన్మానించారు. రాత్రి గంధం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు కోట వేణుగోపాల్ రెడ్డి,కోట ఆశన్న, జంగిలి నర్సింలు, షేక్ హైమద్, రాజేందర్, ఖుద్దూస్, తెలుగు సంగమేశ్వర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియలకు హాజరైన డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి



**సిర్గాపూర్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మురలే కిషన్ రావ్ భార్య ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధానకార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నాగేష్ సెట్కార్, లు అంత్యక్రియలకు హాజరై వారి కుటుంభ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది ఈకార్యక్రమంలో తానాజీ పాటిల్, శివాజిపాటిల్, ప్రకాష్ పాటిల్, ఏశప్ప తదితరులు పాల్గొన్నారు.

### శివ్వంపేట ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

– మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి :** శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున శివ్వంపేట మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై మైపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు మండల అన్ని శాఖల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు . గ్రామ శాఖల అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ పేట అశోక్ మహమ్మద్ రాజిరెడ్డి నర్సింలు పెద్దపల్లి రాములు ఎస్ నరేష్ అల్లిపూర్ శ్రీనివాస్ చందు వెంకటేష్, తిరుపతి రాథోడ్ గేమ్సింగ్ నాయక్ ప్రశాంత్ ప్రశాంత్ రెడ్డి మహేష్ మైసయ్య యాదవ్ కృష్ణ రాజిరెడ్డి ప్రవీణ్ నాగమయ్య నర్సింలు పాండ్యా రవీందర్ రాజేందర్ నాను శ్రీకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రాజగోపాల్ పేట నూతన ఎస్సైగా భాస్కర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ




**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా భాస్కర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మాధ్యం తదితరవాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## శివ్వంపేట మండల పరిధి గ్రామాలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త

– అన్ని గ్రామాలకు ఒక కోటి 50 లక్షల రూపాయలు మంజూరెయినట్లు వెల్లడి

**శివంపేట ప్రజాజ్యోతి:** మార్పు కోరుతూ ప్రజలు గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ద్వారా గ్రామాల అభివృద్ధిలో భాగంగా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేటకు 20 లక్షలు, కొంతాన్ పల్లి, దొంతి, పెద్దగొట్టిముక్కుల, గోమారం గ్రామాలకు 10 లక్షల చొప్పున, అల్లీపూర్, కొత్తపేట, పిల్లుట్ల, రత్నాపూర్, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్కుల, చెన్నాపూర్, గూడూరు,చెంది,బిజిలిపూర్, సికింద్లాపూర్,నవాబ్ పేట,పాంబండ,పోతులబోగూడ, గుండ్లపల్లి, దంతాన్ పల్లి, శబాష్ పల్లి గ్రామాలకు 5 లక్షల చొప్పున నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ప్రజాపాలనలో గ్రామాల అభివృద్ధికి, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి శివ్వంపేట మండల ప్రజల తరుపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి త్వరలోనే మండలానికి మరిన్ని నిధులు కూడ మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** కృష్ణా జలాల కోటా విషయంపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒప్పందం చేసుకొని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం టిఆర్ఎస్ నాయకులకు తగదని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర కోకన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేశారని ఆరోపిస్తూ సిద్దిపేటలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీ నీ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. సిద్దిపేటలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఫ్లెక్సీ దహనం చేసి కెసిఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం చేసిన ఒప్పందాలు తప్ప నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేకే పార్లమెంటు ఎన్నికలలో ప్రజల దృష్టి మళ్లించేందుకు టిఆర్ఎస్ పార్టీ కొత్త కుట్రకు తెరలేపింది అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణాలు సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, రాజేశం గౌడ్, గోపికృష్ణ పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి):** మండల పరిధి మాచాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులందరికీ 25 వేల రూపాయలు విలువగల స్పోర్ట్స్ దుస్తులను దాత ఏలేటి రాజారెడ్డి సోమవారం రోజు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ నేను ఎక్కువగా చదువుకోకపోయినా చదువుకున్న వాళ్ళందరిని చూసి స్ఫూర్తిని పొంది మా గ్రామ విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని కోరుకునేవాన్ని అందుకనే స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తున్నానని తెలియజేశారు. విద్యార్థులు ఇటువంటి సౌకర్యాలు అవకాశాలు చేత పట్టుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించ ఆకాంక్షించారు. దాత రాజారెడ్డిని అభినందించారు. మంచి దానగుణము గల ఏలేటి రాజారెడ్డి .విద్యార్థుల అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి ఈ విధంగా 25 వేల రూపాయలచే క్రీడా దుస్తులు పంపినిచేయడం. అభినందనీయమనికొనియాడారు. ప్రధానోపాధ్యాయులు జి. జగదీశ్వర్ ఏలేటి రాజారెడ్డి ధ్రాతృత్వంతో దయాగుణంతో మా పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు లభించినవి వీటికి మా బాధ్యతగా విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజుల బాబు, మా జీ ఉపసర్పంచ్ పున్నం సురేష్ , రిటైర్డ్ హెచ్ఎం ఏదులరాములు, ఉపాధ్యాయ బృందం బూర శ్రీనివాస్, కత్తుల బాపురెడ్డి, బి. రాజయ్య, జి.రాధాకృష్ణ,జే సత్తయ్య, కే. ప్రకాష్ మొదలగు వారందరూ పాల్గొన్నారు. క్రీడా పొందిన విద్యార్థులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## చెరువులు కుంటలను రంగనాయక సాగర్ నీళ్లతో నింపి రైతులను ఆదుకోవాలి



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** మండలంలోని రంగనాయక సాగర్ నీళ్ళు వ్యవసాయ అవసరాలకు ఇంచార్జ్ మంత్రి 20 రోజుల క్రితం కుడి ఎడమ కాలువలకు గేట్లు తీస్తే నేటికి కూడ కొన్ని చెరువు కుంటల్లోకి నీళ్ళు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నకోడూర్, గంగాపూర్ రైతులు పల్లగుట్ట వద్ద నీటి పారుదల కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నకోడూర్ బెల్లంకుంట. కరణాలకుంట తో పాటుగా గంగాపూర్ చెరువుల క్రింద రైతులు వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి నీళ్ల వదలాలి రైతుల పంట పొలాలు పూర్తిగా ఎండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి, రాగిరి ,రామ్ ,లాల్ గోపాల్ దేవయ్య ,నరసయ్య ,కిష్టయ్య ,గోపయ్య ,బాబు ,తదితరులు పాల్గొన్నారు.